ముక్కోటి వైభవం

గోవింద నామస్మరణతో వైష్ణవాలయాలు ప్రతిధ్వనించాయి. విశేష అలంకరణలో దేవేరులతో స్వామి దర్శనమిచ్చారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామిని ఉత్తర ద్వారంలో దర్శించుకుని భక్తజనులు పరవశించారు. స్వామి దర్శనానికి వేలాదిగా భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు నిర్వహించారు.

- తగరపువలస/మధురవాడ/భీమిలి/కొమ్మాది/పద్మనాభం/పీఎం పాలెం


వెంకటేశ్వరమెట్టపై ఆలయంలో అలంకరణలో వేంకటేశ్వర స్వామి


మిథిలాపురి వుడా కాలనీ బాలాజీ హిల్స్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..


పూజలకు హాజరైన భక్తులు


ప్రత్యేక అలంకరణలో సౌమ్యగిరి లక్ష్మీనర్సింహస్వామి


పుష్పాలంకరణలో లక్ష్మీ నారాయణ స్వామి


వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణకవచ ధారణలో శ్రీవారు


కుంతీమాధవుని ఆలయంలో హంస వాహనంపై ఊరేగుతున్న అనంత పద్మనాభ స్వామి

కోడిపందాలు ఆడుతున్న 29 మంది అరెస్ట్

తగరపువలస: ఆనందపురం మండలం రామవరం పంచాయతీలోని ఒక లే అవుట్‌లో కోడిపందాలు నిర్వహిస్తున్న 29 మందిని టాస్క్ ఫోర్స్ సిబ్బందితో పాటు ఆనందపురం పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. మధురవాడ జోన్ ఏసీపీ అప్పలరాజు తెలిపిన వివరాలివి.. కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడి చేసి, వారి నుంచి 8 కోడిపుంజులు, రూ.2.07 లక్షల నగదు, 20 కత్తులు సీజ్ చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో వల్లభనేని రాధాకృష్ణ తదితరులున్నారు. ఈ దాడులలో ఆనందపురం సీఐ వాసునాయుడు, టాస్క్ ఫోర్స్ సీఐ ఎ.భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

పద్మనాభం: సంక్రాంతి సంబరాలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో శుక్రవారం ఆనందపురం మండలం గుడిలోవ సరస్వతి విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంక్రాంతి సంబరాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు పిండి వంటలను ప్రదర్శించారు. హరి దాసు, గోదా దేవి, విష్ణుమూర్తి, డూ డూ బసవన్నల వేష ధారణల్లో విద్యార్థులు అలరించారు. ఈవో నానాజీ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధురవాడ: జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ ఎస్‌జీజీవోస్ కాలనీలో రూ.5కోట్లతో రోడ్లు, డ్రైన్‌లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ 5, 6, 7, వార్డుల్లో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంచి పెట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి. మంగమ్మ, ఎల్.అప్పారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

భీమునిపట్నం: భీమిలి ప్రెస్‌క్లబ్, ఫెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫ్యాబ్) ఆధ్వర్యంలో సామూహిక భోగి సంబరాలను నిర్వహిస్తున్నట్లు ప్రెస్‌క్లబ్ కార్యదర్శి అడిదం కిశోర్, ఫ్యాబ్ అధ్యక్షుడు కాళ్ల సన్నీ శుక్రవారం తెలిపారు. ఈ నెల 12న మధ్యాహ్నం 2 గంటలకు బీచ్ పైలాన్ వద్ద ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొనే మహిళలకు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు 7386956633, 7013576546 నంబర్లను సంప్రదించాలని కోరారు. 13న భోగి పండగ సందర్భంగా పైలాన్ వద్ద సామూహిక భోగి మంట, సంబరాల కార్యక్రమం ఉదయం 5గంటలను నిర్వహించనున్నామని తెలియజేశారు.

విశిష్టతల లోగిలి.. భీమిలి

అటు చారిత్రక ఆనవాళ్లు.. ఇటు ప్రగతి పరవళ్లు




అటు పురాతన పట్టణంగా ఖ్యాతి.. ఇటు ఆధునిక ప్రగతి.. అందిపుచ్చుకున్న అరుదైన ఘనత భీమిలి సొంతం. విశాఖ మహానగరం కంటే వందేళ్లకు పైగా ముందుగానే ఆవిర్భావించిన ఈ పట్టణం ఇతిహాసాలకు సాక్ష్యం.. చారిత్రక ఆనవాళ్లకు నెలవు.. నేడు విద్యా సౌరభాలను వెదజల్లుతూ, పర్యాటక సోయగాన్ని పుణికి పుచ్చుకుని, ఐటీ సెక్టార్‌లోనూ సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోంది. రాష్ట్రంలోనే ప్రత్యేక ప్రాంతంగా, కీలక నియోజకవర్గంగా గుర్తింపు పొందింది.

- తగరపువలస

చారిత్రకంగా ఎంతో పేరు గాంచిన భీమిలి, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు ప్రతిష్టలు పొందింది. ఫ్రెంచ్, డచ్, జర్మనీ, బ్రిటీషర్లు తమ వ్యాపార స్థావరాలను ఏర్పాటు చేసుకున్న ఆనవాళ్లు భీమిలిలో ఇప్పటికీ కనిపిస్తాయి. ఇక్కడి నుంచే తమ దేశాలకు నీలిమందు, బెల్లం, కరక్కాయలు వంటివి ఎగుమతులు చేసేవారు. పురాణ ఇతిహాసాలకు కూడా భీమిలి కేంద్రబిందువుగా నిలిచింది. పాండవులు 14 ఏళ్ల అరణ్యవాసం తరువాత ఏడాదిపాటు అజ్ఞాతవాసంలో భాగంగా భీమిలిలో గడిపారని పేరు. ఏకచక్రపురం చుట్టూ అగ్రహారాలను రక్షించినట్టుగా


భీమిలిలోని ఎర్రమట్టి దిబ్బలు

చెప్పుకొనే భీముడు నెలకొల్పిన భీమేశ్వరాలయం, దేవతలు స్నానం ఆచరించిన గోస్తనినది సాగర సంగమ తీరం.. ఇక్కడ హిందూమతం పరిడవిల్లిందనడానికి సాక్ష్యంగా సింహాచలం కంటే ముందే వెలసిన సౌమ్యగిరి.. గుడిలోవ రంగనాథస్వామి ఆలయం, అనంత పద్మనాభస్వామి ఆలయం, వందల ఏళ్లుగా కాచి కాపాడుతున్న గ్రామదేవతలు.. బౌద్ధులు మత ప్రచారం కోసం వినియోగించిన తొట్లకొండ, పావురాల కొండ, బావికొండ, క్రైస్తవులు మత ప్రచారంలో భాగంగా నిర్మించిన రెండు శతాబ్దాల పైబడిన సెయింట్ పీటర్స్, లండన్ మిషన్ చర్చిలు చూడవచ్చు. హిరణ్యకశ్యపుడిని సంహరించిన నరసింహుడు భీమిలి తీరంలోనే శాంతించినట్టు ప్రతీతి. బ్రిటీషర్లు నెలకొల్పిన ఇంపీరియల్ బ్యాంకు, డచ్ సైనికుల, నావికుల సమాధులు, చేపలవేటకు వెళ్లే మత్స్యకారులకు దిక్సూచిగా ఉండే లైట్‌హౌస్, గంటస్తంభం నేటికీ చెక్కు చెదరలేదు. వీటితో పాటు వంపులు తిరిగిన భీమిలి-విశాఖ బీచ్, సముద్రం, గాలుల క్షయనీకరం ద్వారా ఏర్పడిన సిందూరవర్ణంతో కూడిన ఎర్రమట్టి దిబ్బలు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను కట్టిపడేస్తాయి. అంతేనా స్వాతంత్య్రోద్యమ కాలంలోని ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీ మహాత్ముడు భీమిలిని సందర్శించి మత్స్యకారులకు భాగస్వామ్యం కల్పించారు. ఉప్పు గల్లీలు, ప్రాచీన విద్యాలయాలు భీమిలి సొంతం.


తొట్లకొండపై మహా స్తూపం

మత్స్యసాగు, వ్యవసాయంలోనూ ముందంజ

నియోజకవర్గంలోని భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాలలో సుమారు 5వేల పై చిలుకు హెక్టార్లలో వరి, మొక్కజొన్న, రాగులు తదితర ఆహారపంటలతో పాటు వాణిజ్య, తోట పంటలైన మామిడి, జీడి, కూరగాయలు, పువ్వుల సాగులో ముందజలో ఉన్నాయి. ఆనందపురంలోని పువ్వుల మార్కెట్‌లో రోజూ రూ.లక్షలలో పూల వ్యాపారం జరుగుతుంది. విశాఖ నగర ప్రజల కూరగాయలు, ఆకుకూరల అవసరాలు కూడా తీరుస్తుంటారు. పౌల్ట్రీ, పాడిపరిశ్రమలతో పాటు తీర ప్రాంతం, చెరువుల ద్వారా చేపడుతున్న చేపల సాగు ద్వారా ఇతరులు, మత్స్యకారులు ఉపాధి పొందుతూ ఉంటారు. అక్కడి సీ పుడ్స్ ఇతర దేశాలకు ఎగుమతి అవుతుంటాయి. దేశచరిత్రలోనే పేరుప్రఖ్యాతులు గాంచి ఇటీవల మూతపడిన చిట్టివలస జ్యూట్‌మిల్లులో కార్మికులు, నాయకులు హక్కుల కోసం రక్తం చిందించారు. బ్రిటీషర్లచే కాల్పులు జరిపిన, కార్మికుల చేత దెబ్బలు తిన్న చరిత్ర జ్యూట్‌మిలు సొంతం. నీలం సంజీవరెడ్డి, వీవీ గిరి వంటి ప్రముఖులు ఇక్కడ కార్మిక సంఘాలను నడిపించారు.

కళలు, క్రీడల్లోనూ ప్రాధాన్యం

జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తలపడిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు కాటన్ శామ్యూల్ వంటి వారు భీమిలి ప్రాంతానికి చెందినవారు కావడం గర్వకారణం. ముఖ్యంగా కబడ్డీ, ఫుట్‌బాల్, క్రికెట్, అథ్లెటిక్స్‌లో ఉద్దండులు వీటిని తమ ఉద్యోగ, ఉపాధి పొందడానికి మార్గం చేసుకున్నారు. చిట్టివలస, మధురవాడ ప్రాంతాలలో కళారంగానికి కూడా పెద్దపీట వేసిన సందర్భాలు ఉన్నాయి. రక్తకన్నీరు నాగభూషణం, జెమిని సర్కస్ వంటివి ఈ నియోజకవర్గంలో ప్రదర్శింపబడ్డాయి. 75 ఏళ్ల క్రితం నుంచి బ్లాక్ అండ్ వైట్ నుంచి వందలాది తెలుగు, ఒరియా, హిందీ, తమిళం, మళయాళం వంటి సినిమాలు ఈ నియోజకవర్గంలో పురుడుపోసుకున్నవే. రామానాయుడు స్టూడియో ఈ నియోజకవర్గంలోనిదే.



ఐటీలో మేటి

మధురవాడలో ఐటీ పరిశ్రమ గత 20 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చెందింది. ఐటీ హిల్స్‌లో పదుల సంఖ్యలో కంపెనీలు తమ బ్రాంచీలు ఏర్పాటు చేశాయి.

పరిశ్రమల్లో వేలాదిమందికి ఉపాధి

దివీస్, ఫ్లైవుడ్ ఫ్యాక్టరీలు, క్వారీలు, సీఫుడ్స్ ఫ్యాక్టరీలు, పెట్రోల్ బంకులు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. వందల సంఖ్యలో ప్రైవేట్, షెడ్యూల్ బ్యాంకులు, బక్కన్నపాలెంలో పోలీస్ శిక్షణ కేంద్రం, పందలపాకలో ఐటీబీపీ కేంద్రం, పార్కులు, కార్యాలయాలున్నాయి.

విద్యా సుగంధాలు

రాష్ట్రంలోనే పెద్ద నియోజకవర్గం అయిన భీమిలిలో విశాఖ జిల్లాలో కంటే ఎక్కువ విద్యాసంస్థలు ఉన్నాయి. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం జెడ్పీ హైస్కూల్‌తో పాటు పదుల సంఖ్యలో ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, మెడికల్, డెంటల్, నర్సింగ్ విద్యాసంస్థలు ఉన్నాయి. బీచ్‌రోడ్డుతో పాటు జాతీయరహదారి వెంట కాకా హోటళ్ల నుంచి స్టార్ హోటళ్లు, రిసార్టులు, కళ్యాణమండపాలు, ఫంక్షన్‌హాళ్లు ఉన్నాయి.

మణికంఠలో అమ్మచేతి కమ్మనైన పిండివంటలు



తగరపువలస: స్థానిక మెయిన్‌రోడ్డులో 29 ఏళ్ల క్రితం ఆదిమూలం రామారావుచే స్థాపించబడిన మణికంఠ సీట్స్ అండ్ బేకరీని ఆయన కుమారులు నాగరాజు, సత్యనారాయణ అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. నాణ్యమైన ముడిసరుకులు, అందుబాటు ధరలు, సకాలంలోఆర్డర్ల డెలివరీ ద్వారా సంప్రదాయ, బెంగాలీ పిండివంటలు, బేకరీ వస్తువులు అందించగలుగుతున్నారు. అమ్మచేతి కమ్మనైన పిండివంటలు అందించడంలో అందె వేసిన మణికంఠ బ్రదర్స్ అనతికాలంలోనే ప్రైవేట్ మార్కెట్, శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరంలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. స్థానికంగా మొదలుకుని విదేశాలలో స్థిరపడిన వారికోసం పిండివంటలు పంపించగలుగుతున్నారు. మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ పక్కనే మణికంఠ ఫుడ్‌కోర్టు, బంగ్లామెట్ట వద్ద స్వీట్లు, కేక్‌లు, డ్రింక్స్ తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పారు. 400 మంది సిబ్బందితో యంత్రాల సాయంతో తయారీ మొదలుకుని ప్యాకింగ్ వరకు శ్రద్ధ తీసుకుంటున్నారు. పర్వదినాల్లో ఉచిత డెలివరీ చేపడుతున్నారు.

వైద్యసేవల్లో కీర్తన హాస్పిటల్



తగరపువలస: త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న పీఎం పాలెంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినోదం, వాణిజ్యంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ వైద్యసేవలతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ తరహా ఆస్పత్రులు చికిత్స అందించడానికి ముందుకు వస్తున్నాయి. వాటిలో ముఖ్యంగా 18 ఏళ్లుగా కీర్తన ఆస్పత్రి కార్‌షెడ్ కూడలిలో 20 పడకలతో అధునాతన వసతులతో ముందుకు వచ్చింది. గైనిక్ స్పెషలిస్ట్ డాక్టర్ పి.కవిత, చిన్నపిల్లల వైద్యుడు ఎన్.జయకుమార్ సాధారణ కాన్పులు, సిజేరియన్లు, పెయిన్‌లెస్ లేబర్ వేసక్టమీ, ట్యూబెక్టమీ ఆపరేషన్లు, సంతాన సాఫల్య చికిత్స, స్కానింగ్ సదుపాయం, రక్తపరీక్షలు, ఐసీయూ, ఎన్ఐసీయూ, అన్నిరకాల టీకాలు వేస్తున్నారు.

అత్యాధునిక వసతులతో చెన్నాస్ ఫంక్షన్ హాల్



తగరపువలస: ఆనందపురం మండలం పెద్దిపాలెం జాతీయ రహదారిని ఆనుకుని పర్యాటకులకు, ఫంక్షన్లకు సేవలు అందిస్తున్న చెన్నా ఫంక్షన్‌హాలు అత్యాధునిక వసతులతో కూడుకుని ఉంది. జిల్లాలోనే మేటైన స్టార్ హోటల్ వసతులను మరపించేలా ఉండడం ఈ ఫంక్షన్‌హాల్ ప్రత్యేకత. 1.80 ఎకరాలలో నిర్మించబడిన పూర్తి ఎయిర్ కండీషన్డ్ ఫంక్షన్ హాలు ఇది. స్విమ్మింగ్ పూల్, వెయ్యి కార్లు పార్కింగ్ వసతి ఫంక్షన్ హాల్‌కు అదనపు ఆకర్షణ.

జేఎస్ఆర్ సిల్క్స్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ



సీతంపేట : జగదాంబ థియేటర్ కాంప్లెక్స్‌లో గల జేఎస్ఆర్ షాపింగ్‌మాల్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ లభిస్తోంది. సంక్రాంతి పండగ సందర్భంగా అన్ని వస్త్రాలపై 50 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తోంది. మెగా సేల్‌లో భాగంగా ఆధునిక, సంప్రదాయ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ఫ్యాన్సీ, డిజైనర్, సిల్క్, బెనారస్ చీరలు, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్, కుర్తీస్, లెహంగాస్, గాగ్రాస్, కిడ్స్, వెస్టన్ వేర్ దుస్తులు షోరూంలో ఆకట్టుకుంటున్నాయి. కుర్తీస్ రూ.99ల నుంచి మొదలు కానుండగా, చీరలు రూ.149 నుంచి ధరల్లో లభిస్తున్నాయి. వెస్టన్ వేర్ రూ.249, 4 దుపట్టాస్ రూ. 299, 4 సిల్క్ శారీస్ రూ.599, 4 కాటన్ శారీస్ రూ. 599ల నుంచి లభిస్తాయని షోరూం ప్రొప్రైటర్ వేగి జగదీష్‌కుమార్ తెలిపారు.

జీవనశైలిలో మార్పుల వల్లే క్యాన్సర్



మహారాణిపేట : జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రకృతి పరంగా దొరికే ఆహారం లేకపోవడం, అర్బన్‌లో ఎక్కువగా జంక్‌ఫుడ్‌కు అలవాటు పడుతుండడంతో పురుషులు, స్త్రీలు అన్న తేడా లేకుండా అందరూ క్యాన్సర్‌కు గురవుతున్నారు. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు పురుషులు కన్నా ఎక్కువగా ఉన్నారు. తగినంత వ్యాయమం లేకపోవడం, పొగాకు వినియోగం, ఖైనీ, ఆల్కహాల్ వినియోగం వల్ల లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. వ్యాయమం చేయడం, ఉబకాయాన్ని నివారించడం, జీవన శైలి మార్పులు ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుస్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణను అందిస్తున్నారు. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

- డాక్టర్ బెల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

పక్షులను, పర్యావరణాన్ని కాపాడుదాం





పక్షులను కాపాడి పర్యావరణ సమతుల్యానికి బాటలు వేద్దాం. ఈ మేరకు సత్వా నేచురల్స్ స్టోర్‌కు వచ్చే వినియోగదారులకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకొస్తున్నాం. సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వల్ల పక్షుల మనుగడకు ముప్పు ఏర్పడింది. అలాగే క్రిమి సంహారక మందులతో పంటలు పండించడంతో ఆ ఆహార గింజలు తిని చిన్నచిన్న కీటకాలు, పక్షులు మృత్యువాత పడుతున్నాయి. నగరీకరణలో భాగంగా చెట్లు నరికి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో పక్షుల గూళ్లు కట్టుకునే నివాస పరిస్థితులు తగ్గిపోయాయి. పక్షులు తమ జీవనాన్ని కొనసాగించే వాతావరణాన్ని కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పక్షులకు ఆహారం, నీరు అందించి, ఇంటి ఆవరణలో వరి కంకులు, గూళ్లు అమర్చి పక్షులకు నివాసాన్ని కల్పించాలి. అంతరించిపోతున్న పిచ్చుకలు, పావురాలు, రామ చిలుకలు ఇతర పక్షులను కాపాడుకునేలా సత్వా నేచురల్స్ కృషి చేస్తోంది. రైతుల నుంచి వరి కంకులు సేకరించి అదే ధరకు తమ స్టోర్‌కు వచ్చే కస్టమర్లకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాం.

- వి.లక్ష్మీ తేజ, సత్వా నేచురల్స్, సీతమ్మధార.

క్యాన్సర్ నివారణ సాధ్యమే..

డా॥ బి.రవిశంకర్ (అంకాలజిస్ట్)
MD (CMC Vellore) DNB (RT)
MRCP, ECMO (Med. Onc)
FESTRO (Rad Onc.) PDCR, OCTT, MBA
Managing Director: OMEGA Hospitals